# ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన తేదీ.31-07-2022.

**<u>విజయవాడ నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా కార్డెన్ & సెర్చ్</u>**

విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణ మరియు వివిధ దొంగతనాల నివారణ చర్యలలో భాగంగా, చెడునడత కలిగిన వ్యక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై కార్డన్ & సెర్చ్ ను ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిల్లో నిర్వహించడం జరుగుతుంది. తద్వారా అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ప్రజలు పోలీస్ శాఖ నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందించాల్సిందిగా కోరుతున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ నేపథ్యంలో ఈ మధ్యకాలంలో కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న కొన్ని సంఘటనలను పురస్కరించుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు ది.31.07.2022వ తేదీన నార్త్ డివిజన్ ఇన్ ఛార్జ్ ఏ.సి.పి. శ్రీ. రమణ మూర్తి గారి అధ్వర్యంలో విజయవాడ నార్త్ డివిజన్లోని నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని సెవెన్ అపార్ట్మెంట్స్ రాదా నగర్ ఏరియా నందు, కార్డన్ & సెర్చ్ నిర్వహించి చెడు నడత కలిగిన వ్యక్తులు, పాత నేరస్థులు గురించి సమగ్ర సమాచారం సేకరించడంతో పాటు ప్రస్తుతం వారి నడవడిక, కార్యకలాపాలపై విచారించడం. జరిగింది.

ఈ కార్డన్ & సెర్చ్ రాదా నగర్ ఏరియాలో 7 అపార్ట్మెంట్లలోని 224 ప్లాట్ లను తనిఖీ చేసి, 520 మందిని చెక్ చేసి వారిలో 87 మంది అనుమానితులను ఐరిష్ ద్వారా చెక్ చేయగా చెడు నడత కలిగిన ఇద్దరు వ్యక్తులను గుర్తించడం జరిగింది. వారిలో ఒకరిపై దొంగతనం కేసు మరొక వ్యక్తిపై మానభంగం కేసు కలవు. అలాగే 40 మోటారు సైకిళ్ళను చెక్ చేసి 10 మోటారు సైకిల్ లను సీజ్ చేయడం జరిగింది.

ఈ కార్డెన్ & సెర్చ్ లో నార్త్ డివిజన్ ఇన్ ఛార్జ్ ఏ.సి.పి. శ్రీ కె. రమణ మూర్తి గారు, నార్త్ డివిజన్ ఇన్ స్పెక్టర్లు శ్రీ కే శ్రీనివాసరావు గారు, శ్రీ లక్ష్మినారాయణ గారు, శ్రీ బాల మురళీకృష్ణ గారు, సి.సి.ఎస్ ఇన్ స్పెక్టర్ శ్రీ శ్రీనివాసరావు గారు, ఎస్.ఐ.లు, సి.టి.ఎఫ్, సి.సి.ఎస్, ట్రాఫిక్ మరియు ఏ.ఆర్ అధికారులు మరియు సిబ్బంది మొత్తం 105 మంది పాల్గొన్నారు.

★★★